


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 26 మే 2025

పేజీలు - 10





# కడప గడపకు.. పసుపుతోరణం!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప వేదికగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు సర్వం సిద్ధమైంది. పనులు పూర్తయ్యాయి. ప్రధాన వేదికపై సీటింగ్ ఏర్పాటు వంటి చిన్నచిన్న సర్దుబాటు పనులు సాగుతున్నాయి. ప్రతినిధుల సభావేదిక, భోజనశాల, ముఖ్యమంత్రి చంద్రబాబు విడిది, మంత్రులు, వీఐపీలకు ప్రత్యేక గదులు, సీఎం సమీక్షకు ప్రత్యేక హాలు, ఎగ్జిబిషన్, రక్తదానశిబిరాల కేంద్రాలు.. ఇలా అన్ని పూర్తయ్యాయి. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ బీద రవిచంద్ర, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మంత్రులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి మూడురోజుల పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమీక్షిస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు 27న మంగళవారం ఉదయం కడపకు చేరుకోనుండగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్ నేటి సాయంత్రానికి కడపకు రానున్నట్లు తెలుస్తోంది. కడప జిల్లా చరిత్రలో ఒక మైలురాయిలా నిలిచిపోయేలా మహానాడు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే కడప మొత్తం పుసుపుమయంగా మారింది. నగరంతో పాటు సభాప్రాంగణం మూడు, నాలుగు కిలోమీటర్ల వరకు భారీగా స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలిశాయి. ఎటుచూసిన పచ్చదనమే కనిపిస్తోంది.

వార్త 2పేజీలో



## మహానాడుకు సర్వం సిద్ధం

- వేదికతో సహా పూర్తయిన ఏర్పాట్లు.. కడపలో మకాం వేసిన రాష్ట్ర నేతలు
- నేడు కడపకు చేరుకోనున్న మంత్రి నారాలోకేష్, 27న సీఎం చంద్రబాబు రాక
- రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, బీద రవిచంద్రలు నిత్య పర్యవేక్షణలో పనులు పూర్తి
- డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, సీమ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సారథ్యంలో భారీ బందోబస్తు
- అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రులు అచ్చన్నాయుడు, కొల్లు రవీంద్ర..

# పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టండి

## అధికారులతో మంత్రి పి.నారాయణ సమీక్ష

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఇంటి ..మిగతా 2పేజీలో






# టీడీపీలో..వర్షం టెన్షన్

## వర్షం కురిస్తే మహానాడు నిర్వహణకు ఇబ్బందులు

## వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆందోళన

కడప బ్యూరో - మేజర్ న్యూస్

రాష్ట్ర టీడీపీ నేతలకు వర్షం టెన్షన్ పట్టుకుంది. ఈనెల 27, 28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడుకు వర్షం అడ్డంకిగా మారే అవకాశం ఉందనే ఆందోళన కనిపిస్తోంది. నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో రాష్ట్రంలో వర్షాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఆదివారం కడపలో భారీ వర్షం కురిసింది. మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించడంతో మహానాడు నిర్వహణపై టీడీపీ నేతలు టెన్షన్ పడుతున్నారు. ఇప్పటికే మహానాడు నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయి. సర్వం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు కడపకు చేరుకున్నారు. సోమవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కడపకు రానుండగా, పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడు ప్రారంభ రోజు ఈనెల 27న కడపకు వస్తారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో కడపలో భారీ వర్షం కురిస్తే మహానాడు నిర్వహణకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. మహానాడు నిర్వహణ ప్రాంగణం మొత్తం పొలాలు కావడం, వాటిని చదును చేసేందుకు సమీపంలోని చెరువులు, గుట్టల నుంచి మట్టిని తరలించారు. ఈ పరిస్థితిలో వర్షం కురిస్తే ఆ ప్రాంత బురదమయంగా మారే అవకాశం ఉంది. మిగతా 2పేజీలో

# టీడీపీ నేతలకు వర్ష టెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధుల సభ, భోజనంశాల, విడిది కేంద్రాలు వంటి ప్రాంతాల్లో పెద్దగా ఇబ్బందులు ఎదురుకాకున్నా పార్కింగ్ ప్రాంతం మాత్రం తీవ్ర సమస్యగా మారనుంది. ఆ ప్రాంతం పూర్తిగా బురదగా మారవచ్చు. ప్రతినిధుల సభ ఇక ప్రాంతం అత్యాధునికంగా జర్మన్ షెడ్ నిర్మించడంతో ఎంత వర్షం కురిసిన ఇబ్బంది ఉండకపోవచ్చు. దీంతో టీడీపీ నేతల్లో ఆందోళన కనిపిస్తోంది. ప్రస్తుతం అరేబియా సముద్రంలో దక్షిణ కొంకణ్-గోవా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర దిశగా కదులుతూ నేటికి వాయుగుండంగా బలపడనుంది. ఇది మరింత బలపడేందుకు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, గాలులు, ఇతర పరిస్థితులు అనుకూలిస్తున్నాయి. రాబోయే రోజుల్లో తుపానుగా బలపడే అవకాశం లేకపోలేదు. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడతాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో నిర్వహిస్తున్న కడపలో భారీ వర్షం కురిస్తే మహానాడు నిర్వహణకు కొన్ని ఇబ్బందులు ఎదురుకాక తప్పదు. దీంతో టీడీపీ శ్రేణుల్లో టెన్షన్ మొదలైంది.

# పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

పన్నులు,పన్నుల డిమాండ్,అసెస్మెంట్, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఉమ్మడి జిల్లా మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని విభాగాలు సమన్వయంతో పన్నుల వసూళ్లు కోసం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానంగా ఆస్తి పన్ను వసూళ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. ప్రతి వార్డుకు సంబంధించి క్లస్టర్ స్థాయిలో పన్నుల జాబితాను, దీర్ఘకాలిక బకాయిల జాబితాను సిద్ధం చేసి, ప్రతిరోజూ డోర్ టు డోర్ వెళ్లాలన్నారు.వార్డు అడ్మిన్ కార్యదర్శులను సమన్వయం చేసుకొని పన్నులు వసూళ్ళు వేగవంతం చేయాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వాటర్ టాక్స్, అడ్వర్టైజ్మెంట్, ట్రేడ్ లైసెన్స్, షాప్ రెంట్లు, బిల్డింగ్ ఛార్జీల వసూళ్ల పైన సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇంకా అసెస్మెంట్ కానీ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర నిధులపై ఆధారపడకుండా మున్సిపాలిటీల పన్నులను ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వసూలు చేయాలన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలంటే పన్నులు వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్ర ఆదాయం పెరగాలంటే టౌన్ ప్లానింగ్, రియల్ ఎస్టేట్ అభివృధి చెందాలన్నారు. బయటి అధికారులతో బద్వేల్, కమలాపురం అండర్ అసెస్మెంట్‌లపై సర్వే చేయించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రధానంగా సాలిడ్ వేస్ట్, డ్రింకింగ్ వాటర్, డ్రైన్లు, రోడ్లు, పార్కులు స్మశానవాటికలు కమ్యూనిటీ హాల్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**కడప కార్పొరేషన్ సమస్యలపై అమరావతి అధికారుల పరిశీలన...**

అమరావతి నుంచి అధికారులను కూడా కడపకు నాలుగు రోజులు విజిట్ చేసి మున్సిపాలిటీ కార్పొరేషన్‌లో సమస్యలను పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశామన్నారు. మున్సిపాలిటీ,కార్పొరేషన్‌లోని షార్ట్ ఫాల్స్ సమస్యలపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షార్ట్ ఫాల్స్ సమస్యలు పరిష్కారం అయితే రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందన్నారు. కడప నగరంలో 387 షార్ట్ ఫాల్స్ సమస్యలపై టౌన్ ప్లానింగ్ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని సంవత్సరం లోపల తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వాటికి త్వరలో టెండర్లు పిలిచి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్‌లో భాగంగా పనులను వేగవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలో మాస్టర్ ప్లానింగ్ అంశాలలో అవకతవకలు జరిగాయని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు లేకుండా చేస్తామన్నారు. కడపలో కూడా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే సీవరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వేస్ట్ లిక్విడ్ వాటర్‌ను క్లీన్ చేసి నదిలోకి వదులుతామని తెలిపారు. గత ప్రభుత్వం స్వీపింగ్ మిషన్లను మూలన పడేసిందని రాబోవు రెండు సంవత్సరాలలో స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా రూ.125 కోట్లతో నూతన స్లీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. డిట్కో ఇళ్లను హై క్వాలిటీతో నిర్మిస్తే గత ప్రభుత్వం వాటిని విస్మరించిందని తిరిగి వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ మున్సిపాలిటీలలో సి ఎం ఎఫ్ ఎస్ లోని 3 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించిందని తిరిగి సిఎఫ్ఎంఎస్‌లో గ్రీన్ ఛానల్ అమలు చేసి మున్సిపాలిటీలను పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని వాటన్నిటిని గాడిన పెడుతున్నామని తెలిపారు.ఈ సమావేశంలో పబ్లిక్ అండ్ హెల్త్ సూపర్డెంట్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్, టౌన్ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సంజీవ్ కుమార్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,కడప మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, మున్సిపల్ కమిషనర్స్, టౌన్ ప్లానింగ్ అధికారులు,ఇతర అధికారులు హాజరయ్యారు.

# పసుపు తోరణం!

**(కడప బ్యూరో - మేజర్ న్యూస్)**

ఈనెల 27,28,29న కడప నగర సమీపంలో జరిగే మహానాడుకు ప్రాంగణం సిద్ధమైంది. గతంలో ఎన్నడూ జరగని విధంగా కడప మహానాడును నిర్వహించేందుకు టీడీపీ అధిష్టానం ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రెండు రోజులు 23 వేల మంది పార్టీ ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దానికి తగ్గట్టు భారీ జర్మన్ షెడ్‌తో వేదికను సిద్ధం చేశారు. వర్షం వచ్చినా తట్టుకునేలా అత్యాధునిక టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. సభా వేదికపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, రాష్ట్ర నేతలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్య నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దాదాపు 400 మంది వరకు కూర్చునే అవకాశం ఉంది. వేదిక కింద మిగిలిన పార్టీ ప్రతినిధులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేదిక మీద ప్రధానంగా 100 అడుగుల వెడల్పుతో భారీ ఎల్ఈడీ తెరను ఏర్పాటు చేస్తున్నారు. సభా వేదికపై ఎవరు ప్రసంగించినా ప్రతినిధులందరికి కనిపించేలా చర్యలు తీసుకున్నారు. వేదిక కింద నాలుగు బ్లాక్‌లను ఏర్పాటు చేసి 10వేల మంది ప్రతినిధులు కూర్చునేలా సీట్ల ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్‌లో 2,500 మంది నుంచి 2,600 మంది కూర్చునే చర్యలు తీసుకుంటున్నారు. వీటి తరువాత మరో భారీ బ్లాక్‌ను ఏర్పాటుచేసి కొన్ని సీట్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచే నిలబడి సభను తిలకించే వారికి అవకాశం ఉంటుంది. వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచే ప్రతినిధుల నమోదుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక వాలంటీర్లను నియమించి అక్కడి నుంచి ప్రతినిధులకు కేటాయించిన బ్లాకులవైపు వారిని పంపే ఏర్పాటు చేస్తున్నారు.

ఇక సమీపంలోనే భోజనశాల ఏర్పాటు చేశారు. ఇందులో వీఐపీలకు, పార్టీ ప్రతినిధులకు, మీడియాకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక ప్రతినిధుల సభ సమీపంలోనే ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటికోసం ప్రత్యేక షెడ్లను నిర్మించారు. ఇక వేదిక సమీపంలోనే పురుషులకు, మహిళలకు వేరువేరుగా బాత్‌రూం సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక టాయిలెట్లను తెప్పించారు.

**భారీగా పార్కింగ్ స్థలం..**

ఇక పార్కింగ్ సమస్య తలెత్తకుండా వేదికకు ఎదురుగా రోడ్డుకు మరోవైపు ఇప్పటికే మూడు వేల ఎకరాలను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వీఐపీ వాహనాలకు, పార్టీ ఇతర నేతలకు ప్రత్యేకంగా బ్లాక్‌లు ఏర్పాటు చేశారు. ప్రతినిధుల సభ షెడ్ల నిర్మాణం పూర్తయింది. సీట్ల ఏర్పాటు వంటి లోపల సర్దుబాట్లు జరుగుతున్నాయి. అవికూడా నేటి ఉదయానికే పూర్తి చేసేలా దాదాపు 300 మంది నిపుణులైన కార్మికులు పని చేస్తున్నారు. మరోవైపు కమలాపురం నియోజక వర్గానికి చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను పురామాయిస్తున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం కూడా పూర్తయింది. జర్మన్‌షెడ్ల నిర్మాణం, ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు, భారీ కేడ్ల నిర్మాణంతో మహానాడు ప్రాంగణం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. మరోవైపు బహిరంగ సభ వేదిక పనులు కూడా నేటితో పూర్తి కానున్నాయి. 5 లక్షల వరకు కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉందిన టీడీపీ అధిష్టానం భావిస్తోంది. అందుకు తగ్గట్లే ఏర్పాట్లు జరిగాయి. భారీ ఎత్తున ఎల్‌సీడీ తెరలు ఏర్పాటు చేస్తున్నారు.

**భద్రతకు 5వేల మంది పోలీస్ బలగాలు..**

కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రభుత్వ పాలనకు సంబంధించి వీఐపీలందరూ మూడు రోజుల పాటు కడపలోనే బస చేస్తుండటంతో వారి భద్రత పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. ఇప్పటికే రాష్ట్ర డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా కడపకు చేరుకుని పనులను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్‌కుమార్, సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్‌లు పలు పర్యాయాలు ముఖ్యమంత్రి పర్యటించే మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున కడపకు చేరుకున్నాయి. వారికి విధుల విభజన కూడా పూర్తయింది. వారంతా వారికి కేటాయించిన స్థానాలకు చేరుకున్నారు. 5వేల మంది పోలీస్ బలగాలను వినియోగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**టీడీపీ నేతలు కడపకు క్యూ కట్టారు..**

మహానాడు నిర్వహణలో భాగస్వామ్యం అవుతున్న టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. వేదిక నిర్మాణం, సభ నిర్వహణ, భోజన ఏర్పాట్లు, వీఐపీల వసతి వంటి కమిటీల్లోన్ని నేతలు కడపకు చేరుకుని సభా ప్రాంగణాన్ని సందర్శించి వారికి అప్పగించిన పనుల్లో దిగిపోయారు. ఇప్పటికే కడప నగరంతో పటు జిల్లాలోని ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూరు, బద్వేల్, జమ్మలమడుగు పట్టణాల్లోని లాడ్జిలు, అతిథి గృహాలు వంటి స్థానిక నేతలు బుక్ చేసుకున్నారు. పాఠశాలలు వంటివి కూడా స్వాధీనం చేసుకుని పార్టీ శ్రేణులకు బస వసతి కల్పించారు. అదేవిధంగా తిరుపతి, రాజంపేట, రాయచోటి, తాడిపత్రి, కదిరి, ఆళ్ళగడ్డ ప్రాంతాల వరకు ఉన్న లాడ్జీలన్ని టీడీపీ నేతలు ఈనెల 27,28,29 మూడు రోజులు రిజర్వు చేసుకున్నారు. మరికొంత మంది నేరుగా కడపకు చేరుకుని చిన్నాచితక లాడ్జిల్లో వెతుకులాట ప్రారంభించారు.

**కడప పసుపుమయం..**

మహానాడు సందర్భంగా కడప మొత్తం పసుపుమయం అయింది. ఎటుచూసిన భారీ ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలు, పసుపు జెండాలే కనిపిస్తున్నాయి. మహానాడు సభా ప్రాంగణం సమీపంలోని రింగ్‌రోడ్డు పూర్తిగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ఫ్లెక్సీలతో నిండిపోయింది. భారీ స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు వెలిశాయి. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌కు స్వాగతం పలుకుతూ ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. ప్రధానంగా రాయచోటి-కడప, కడప-పులివెందుల, కడప-కర్నూలు ప్రధాన రహదారుల నుంచి మహానాడుకు వచ్చే దారులన్ని ఈ ఫ్లెక్సీలతో కొత్త శోభను సంతరించుకున్నాయి. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మధవిరెడ్డి ఫ్లెక్సీలు భారీగా ఏర్పాటు చేశారు. కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్, సంధ్యాసర్కిల్, ఐటీఐ సర్కిళ్ళు పూర్తిగా పసుపు తోరణాలతో నిండిపోయాయి. అదేవిధంగా మంత్రి మండిపల్లి రామప్రసాద్‌రెడ్డి పేరుతో కూడా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ జిల్లా చరిత్రలో మహానాడు నిర్వహణ ఒక మైలురాయిలా నిలిచిపోవడం ఖాయం.



**ఏర్పాట్ల లోటుపాట్లపై మంత్రుల సమీక్ష..**



మహానాడు ప్రాంగణంలో ప్రజా ప్రతినిధుల వేదిక ఏర్పాట్లను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్య ప్రకాష్ తదితరులు పరిశీలించారు. అనంతరం కడప నగరం లోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంత్రులు సమీక్ష నిర్వహించారు. మహానాడుకు హాజరయ్యే పార్టీ నేతలు, కార్యకర్తల కోసం అవసరమైన వసతి, వాహన, భోజన ఏర్పాట్ల పై చర్చించారు. ఇందులో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి కుమార్, నారాయణ, కొల్లు రవీంద్ర, నిమ్మల రామనాయుడు, మండిపల్లి రామప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ లు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, రామగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహానాడు ప్రాంగణంలో చేపట్టాల్సిన పారిశుధ్య ఏర్పాట్ల పై శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, పారిశుధ్య కార్మికులతో స్వచ్ఛంద్ర మిషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌లు సమీక్షించారు.

# మహానాడు ఏర్పాట్ల పరిశీలన



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప పట్టణ పరిసర ప్రాంతంలో మే 27,28,29 తేదీలలో జరగనున్న మహానాడు ఏర్పాట్లను తెదేపా ప్రముఖులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా. శ్రీనివాస్ రావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చెర్మెన్ కె.పట్టాభి రామ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ హస్సన్ భాషా, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం కార్యకర్తలకు నాయకులకు పండుగ లాంటి మహానాడు కార్యక్రమాల నిర్వహణ కడపలో ఏర్పాటు చేయడం మంచి పరిణామమని కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ తమ అందించినటువంటి బాధ్యతలను నిర్వర్తించాలని తెలియజేశారు.

# 31 ఎడిఫై స్కూల్ ప్రారంభం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 31వ తేదీ శనివారం స్థానిక కామనూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడిఫై స్కూల్ ను ప్రారంభిస్తున్నామని ఎడిఫై స్కూల్ ప్రొద్దుటూరు యాజమాన్యం గురుదేవ్ రామిరెడ్డి, అమరనాథరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఆదిత్యా రామ్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఎడిఫై స్కూల్ ఆఫీసు నందు వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డితో పాటు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారని వివరించారు. అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను పిల్లలకు అందించాలనే ప్రొద్దుటూరు పట్టణ సమీపంలో అన్ని రకాల వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఎడిఫై స్కూల్ ను 10 ఎకరాలలో ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఏసి క్యాంపస్, ఏసి బస్సు, రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్, రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డ్యాన్స్ రూం, మ్యూజిక్ అండ్ క్రాఫ్ట్ రూం, గేమ్స్, స్పోర్ట్స్ తో పాటు 6వ తరగతి నుండి ఐఐటి, నీట్ శిక్షణ అందిస్తామని తెలిపారు. ఒక తెలుగు సబ్జెక్ట్ కు తప్పా మిగిలిన అన్ని సబ్జెక్ట్‌లకు బయట ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులతో భోదన వుంటుందన్నారు. తాము ఎడిఫై స్కూల్ నుండే ఫ్రాంచేజీ తీసుకున్నామని ఎడిఫై స్కూల్ అధినేత ఎ.కె.అగర్వాల్ కూడా తమ స్కూల్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తారని తెలిపారు. తిరుపతి ఎడిఫై స్కూల్ వారు చెప్పింది వారికి ఎటువంటి బ్రాంచి లు లేవని మాత్రమే అని స్పష్టం చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజవర్గం సింహాద్రిపురం గ్రామంలో శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాభాగంగ అనంతపురంజిల్లా తాడిపత్రి శ్రీరాగచరిత ఆసుపత్రివారిచే ఉచిత మెగావ్వైద్య శిబిరంలో వైద్య నిపుణులతో చెవి ముక్కు గొంతు తదితరవాటిపై చికిత్సలు అందించారు. చికిత్సలు నిర్వహించి ఉచితంగామందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు జస్మితారెడ్డి, రాగచరిత పీజో థెరపీ డాక్టర్ గన్నమంటి సాయి, సాయి, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ కాలనీ నీటి సమస్యకు పరిష్కారం

## సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ వాసులు నీటి సమస్యను తీర్చాలని సర్పంచ్ ఆర్ శ్రీనివాసులును కాలనీ ప్రజలు కోరారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్ వెంటనే రాజీవ్ నగర్ కాలనీకి జెసిబినీ పంపించి పైప్ లైన్ మరమ్మతులను సిబ్బంది సహాయంతో చేయించి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు అడిగిన వెంటనే స్పందించి త్రాగునీటి సమస్య తీర్చినందుకు వేంపల్లి సర్పంచ్ ఆర్ శ్రీనివాసులకు రాజీవ్ నగర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారు, ఊచల లెక్కపట్టక తప్పదు

## మద్యం కేసులో జగన్,వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డి లు జైలుకే

## మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** వచ్చే ఏడాది జరగబోయే మహానాడు లోపు వైకాపా పార్టీ ఖాళీ అవుతుందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారు జైలుకు తప్పదని, 27 ,28 ,29, జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు రోజులు జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. 10 నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజల సొమ్మును కొల్లగొట్టి డ్రామా ఆడిన వారిని కటకటాలు చూడక తప్పదన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పుడు వచ్చినన్ని సీట్లు ఇప్పుడు వచ్చాయన్నారు. ప్రజలు చంద్రబాబు పైన ఎంత నమ్మకముందో దీన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. నిన్న మాచర్లలో టిడిపి నాయకులను దారుణంగా వైకాపా నాయకులు నరికి చంపడం దారుణమన్నారు. మాజీ శాసనసభ్యులు పిన్నెల హత్య రాజకీయాలను ఇప్పటికి ప్రోత్సహిస్తూనే ఉన్నారన్నారు. తొందరలోనే నిందితులను పట్టుకోవడం జరుగుతుందని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ప్రజాధనాన్ని, హత్య రాజకీయాలు ప్రోత్సహించే వారికి జైలు తప్పదన్నారు. గాలి జనార్దన్ రెడ్డి విషయంలో స్పష్టమైనది అన్నారు. అనంతరం పులివెందుల టిడిపి ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాలు శాపాలుగా మారాయని,వైకాపా ప్రభుత్వంలో అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ కంపెనీ ను వైఎస్ జగన్ సృష్టించి రైతులకు ఇన్సూరెన్స్ తానే కడతానని నమ్మించి కమిషన్లు కూడా భారీ స్థాయిలో తీసుకున్నారన్నారు. వైయస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన దంతలూరు కృష్ణ కూడా మద్యం కేసు పై వైకాపా నాయకులపై సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారని అన్నారు. మద్యం కేసులో వైయస్ జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కాక తప్పదని అలాగే వైఎస్ వివేక హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమని ఆయన అన్నారు.27 ,28, 29,మూడు రోజులపాటు కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసి కడప, పులివెందుల గొప్పతనాన్ని చాటాలన్నారు. పులివెందుల నియోజకవర్గం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందుగా ఆయనను టిడిపి నాయకులు బాణాసంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి కార్యాలయంలో ఆయనను టిడిపి నాయకులు, కార్యకర్తలు దుశ్యాలువాతో పూలహారాలతో సత్కరించి పూల బొకే లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండలం ఇంచార్జ్ జోగి రెడ్డి, తొండూరు మండల ఇన్చార్జి జయ భరత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, అక్కులు గారి విజయకుమార్ రెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథ రెడ్డి, సంజీవ్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోనల్, రీజనల్ కమిటీల ఎన్నిక



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కడప జోన్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన జోనల్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.అలాగే కడప, అనంతపురం, కర్నూలు రీజనల్ కమిటీలను స్టేట్ అడ్హాక్ కమిటీ కన్వీనర్ టీవీ రావు ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. జోనల్ గౌరవ అధ్యక్షులు గా పి. చిన్న గంగన్నను ఎన్నుకున్నారు.ఈయన ప్రొద్దుటూరు డిపో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు.జోనల్ ప్రెసిడెంట్‌గా మైదుకూరు డిపో కానిస్టేబుల్ బి.రఘునాథ్ రెడ్డి ఎన్నికయ్యారు.జోనల్ సెక్రటరీగా ఏవిపి నాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు రాయదుర్గం డిపో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నూతన కమిటీలో ఎన్నికైన వారికి సభ్యులు అభినందనలు తెలిపారు.

# రాచెరువు తూము మరమ్మత్తులు చేసిన నీటి సంఘం అధ్యక్షులు అన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:**కలసపాడు మండలంలోని రాజుపాలెం పంచాయతీ పరిధిలోని రాచెరువు గత 27 సంవత్సరాల కిందట తూము ఏర్పాటు చేయడం జరిగినది చాలాకాలంగా తుప్పు పట్టడం లీకేజీలు వంటి సమస్యల్లో తో ఆయకట్టు ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతూ నీటిని వృధా అవటం వలన రాచెరువుకు తూము సమస్య ఆయకట్టు ప్రజలకు ఒక పక్క అధికారులకు తలనొప్పిగా మారింది విషయం తెలుసుకున్న నూతనంగా ఎన్నికైన నీటి సంఘం అధ్యక్షులు అన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి రా చెరువును సందర్శించి ఉన్నత అధికారులకు సమస్యను చేరవేసి తర్వాత గతిన పూర్తి చేయాలని దృఢ సంకల్పం తో రాబోయే కాలంలో వర్షాలు పడుతుండటం వలన వర్షపు నీటిని వృధా కాకుండా తూము మరమ్మతులువేగవంతం చేసి అన్నది కాలంలో తూము సెటరును కొత్తదిగా ఏర్పాటు చేసినందుకు రాచెరు ఆయకట్ట ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల మార్కారెడ్డి నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ అక్కిశెట్టి ప్రసాదు డైరెక్టర్లు చిత్తా వెంకట్ రెడ్డి రాచెరు ఆయకట్ట ప్రజలు రైతులు తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడప హజ్ హౌస్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలి

## సీమలో యునాని వైద్య కళాశాల ఏర్పాటు చేయాలి

## ఎం.ఎస్.వి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడపలో పూర్తిస్థాయిలో హజ్ హౌస్ ప్రారంభించి ఏడాది నుంచి హజ్ హౌస కస్టమ్ క్లియరెన్స్ ప్రత్యక్ష ఎంబార్కేషన్ పాయింటును నిర్వహించి సౌకర్యాలను కల్పించాలని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, సామాజిక కార్యకర్త సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కడపలో హజ్ హౌస్ ఏర్పాటు చేశారన్నారు. అందులో సివిల్ పనులు పూర్తి కాలేదని అవి పూర్తి చేసి రాయ లసీమ హాజీలను ఉపయోగకరంగా చేయాలని కోరారు. రాయచోటిలో దాదాపు పది ఎకరాలలో విస్తీర్ణం గా ఉన్న యునాని మెడికల్ కాలేజీని రెవిన్యూ శాఖ తగిన విధానంతో కేటాయించాలని మునిసిపల్ ఆమోదం కూడా పడింద న్నారు. కానీ దురదృష్టావత్తు అది ప్రారంభం కాలేదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత విద్య ఇతర సంస్థల కేటాయింపులో జాప్యం ఏపీకి అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే ఒక ప్రభుత్వ యునామి వైద్య కళాశాలలో ఆసుపత్రి ఇప్పుడు తెలంగాణలో ఉన్న యునాని ఆంధ్రప్రదేశ్ విద్యా ర్థులు కూడా చాలా ప్రభావితమ య్యారన్నారు. అండర్ గ్రాడ్యు యేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ యునాని వైద్య సంస్థల పునరావృత్తం చేసి శిథిలావస్థకు చేరుకున్నదని తెలిపారు. కొత్త యునాని స్థాపనకు రూ. 50 కోట్ల సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిం దన్నారు. ఆయుష్ యునాని ఇప్పటికే కమిషన్ ద్వారా ఏపీ రాష్ట్రం నుంచి తగిన ప్రతిపాదన కోసం వేచి ఉందన్నారు. ఇది సులభంగా చేపట్టవచ్చన్నారు. ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, టిడిపి రాయలసీమ నాయకులను తాము కూడా అభ్యర్థిస్తున్నామన్నారు. కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమంలో పేద ప్రజల ప్రయోజనాల కోసం న్యాయమైన డిమాండ్లను పరిగణించాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖలిలూల్లా, నవాజ్ వుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు మెరుగైన రవాణా సౌకర్యం

**ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం**
**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్**
కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ప్రజలకు మెరుగైన రవాణా, సౌకర్యం కల్పించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి మహానాడుకు వచ్చే ప్రజలకు వాహన మరియు భోజన వసతులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీ కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. వీరందరినీ దృష్టిలో ఉంచుకొని మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గ నుంచి ప్రత్యేక బస్సు వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వాహనాలలో వచ్చే వారికి ప్రత్యేక వాహన పార్కింగ్‌లు భోజన వసతులు తదితర ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సంబంధిత నిర్వాహకులకు మంత్రివర్యులు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో మంచినీటి సమస్యపై తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భోజనం ఏర్పాట్లకు సంబంధించి ప్రత్యేక బార్ కేడింగ్ సిస్టం ఏర్పాటు చేసి ఎటువంటి తోపులాటలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా

**బందోబస్తు విజయవంతమయ్యేలా సమష్టిగా కృషి**
**పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ దిశానిర్దేశం**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఈ నెల 27, 28, 29 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు వి.ఐ.పి లు, మంత్రులు 'మహానాడు' లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, సి.ఐ.డి ఎస్పీ శ్రీధర్, నార్కోటిక్స్ ఎస్పీ నగేష్ తో కలిసి ఆదివారం మధ్యాహ్నం సి.కె దిన్నె పరిధిలోని మహానాడు వేదిక, జయరాజ్ గార్డెన్స్ హాలు, మాధవి కన్వెన్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, ఇతర వి.ఐ.పి లు విచ్చేసింది మొదలు తిరిగి వెళ్లేంత వరకు చేపట్టాల్సిన బందోబస్తును సెక్టార్ల వారీగా విభజించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రూపొందించిన బందోబస్తు ప్రణాళికను వివరిస్తూ సెక్టార్ల వారీగా విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన



జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రూట్ బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్, క్లియరెన్స్, తదితర సెక్టార్ల అధికారులకు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు. సమావేశంలో జిల్లాలోని, ఇతర జిల్లాల నుండి బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన డి.ఎస్పీ లు, సి.ఐ లు, ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడును జయప్రదం చేయండి

**టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి**




**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, మహానాడు జన సమీకరణ జమ్మలమడుగు నియోజవర్గం పరిశీలకులు ఎమ్మిగనూరు శాసనసభ్యులు శ్రీ జయ నాగేశ్వర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29 తేదీ కడపలో జరగబోయే మహానాడును సుమారు1000 వాహనాలలో 25 వేల మంది జన సమీకరణతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మద్దూరి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

# బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి నివాసానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**మహానాడు ఏర్పాట్లపై చర్చ**
**బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ సెర్ఫ్ ఎన్నారై సాధికార సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి రితేష్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై ఇరువురు నేతలు కొద్దిసేపు ముచ్చటించారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై సహాయ సహకారాలు అందించాలని నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బద్వేల్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా అభివృద్ధి బాటలో నడి చేందుకునా సహాయ సహకారాలు అందజేస్తానని హామీఇచ్చారు. అనంతరం కడపలో నిర్వహించే మహానాడు ఏర్పాట్లపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. అనంతరం కడపలో జరిగే మహానాడు ఏర్పాట్లను పరిశీలించేందుకు కడపకు బయలుదేరారు. మంత్రిని కలిసిన వారిలో బద్వేల్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "రాజోలి" రోడ్డుకు మహర్దశ

**ఎమ్మెల్యే వరద చొరవతో రోడ్డుకు మోక్షం**
**రూ1.58 కోట్లతో పూర్తయిన నిర్మాణం**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** జిల్లా సరిహద్దులోని రాజోలి గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలుఇబ్బందులు పడుతూ వచ్చారు ఏళ్లు గడుస్తున్న ఆ రోడ్డు రూపురేఖలు మారలేదు మట్టి రోడ్డుతోనే వారి ప్రయాణం సాగుతూ వచ్చింది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చాక ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చొరవతో ఆ రోడ్డుకు మహర్దశ పట్టింది మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు నిర్మాణం జరిగింది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫేస్-2 కింద రూ1,58 కోట్ల నిధులు మంజూరుచేశారు ఆ నిధులతో మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు నిర్మాణం జరిగింది పనులు వేగవంతంగా పూర్తయ్యాయి ఆ గ్రామ ప్రజల అవస్థలు తీరాయి నంద్యాల జిల్లా పరిధిలోని రాజోలి గ్రామానికి మార్గంసుగమం అయింది పుణ్యక్షేత్రమైన వెల్లాల బైపాస్ రోడ్డు వేములమ్మగుడి వద్ద నుండి కడపజిల్లా సరిహద్దులోని రాజోలి గ్రామం వరకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు 2.5 కిలోమీటర్ తారు రోడ్డు వేశారు ఇంకా 0.5 కిలోమీటర్ రోడ్డు నిర్మాణం జరగాల్సి ఉంది మిగతా రోడ్డు నిర్మాణానికి పంచాయతీ రాజ్ అధికారులు ఎమ్మెల్యే ఆదేశానుసారం రూ50 లక్షలతో ప్రతిపాదనలు పంపారు ఆ నిధులు తొందరలో మంజూరు కానున్నాయి.

# 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో 35 సంవత్సరాల క్రితం ఇక్కడ చదివినటువంటి పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు సమావేశం కావడం జరిగింది. 1989- 90 సంవత్సరంలో ఇక్కడ పదవ తరగతి చదివినటువంటి పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా వీరందరూ ఇక్కడ కలవడం జరిగింది. ఈ సమావేశానికి ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో, ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఎక్కడో స్థిరపడి, ఇక్కడికి వచ్చి తమ పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడెక్కడో స్థిరపడి, ఇక్కడికి వచ్చి, పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తుకు తెచ్చుకొని 35 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం తో వారి ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందివ్వడం జరిగింది. నాటి పిల్లలు నేటి పెద్దలుగా మారి సందడి చేయడం గురువులను కూడా సంతోష పెట్టడం జరిగింది. అంతేకాకుండా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.వి. ప్రసాద్, భారతి, రమాదేవి, పాఠశాల ఫస్తుత ఉపాధ్యాయులు మాబు, అన్వర్ భాష, పిడి మాధవరెడ్డిలు పాల్గొనడం జరిగిందని పిడి మాధవరెడ్డి తెలిపారు.

# అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో రుద్ర హోమం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణ నడిబొడ్డున ఉన్న అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం మాస శివ రాత్రి మహా పర్వ దినం సందర్భంగా ఈఓ కె.రామచంద్రా చార్యులు ఆధ్వర్యంలో తెల్లవారు జామున నుండి స్వామి వారికి రుద్ర అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం ఆరు గంటలకు గోపూజ, గణపతి, నవగ్రహ, రుద్ర హెూమాలు, సాయంత్రం గంగా రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఆర్జిత కళ్యాణం ఘనంగా పూర్తి నిర్వహించారు.

# మానవ మృగాన్ని ఎన్కౌంటర్ చేయాలి

**దళిత ఫౌండేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి దీక్షితపై ఒక యువకుడు అత్యాచారం చేసే చంపి ముళ్ళపదలో పడి వేయడం దారుణమని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం పులివెందుల పట్టణంలో పగలగొట్టిన బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నుంచి కొనసాగింపజేశారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు బ్యానర్ పట్టుకొని ర్యాలీని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. మానవ మృగాన్ని ఎన్కౌంటర్ చేయాలి, లేదా బహిరంగంగా ఉరిశిక్ష వేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులపై అత్యాయత్నానికి పాల్పడిన వారిని బహిరంగంగా ఎన్కౌంటర్ చేస్తే, ఇంకొకరు ఇలా చేయకుండా ఉంటారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద కొవ్వొత్తులతోనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల అంబేద్కర్ కమిటీ, పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా నగర్‌లో మురుగు దుర్గంధం

## దోమలు స్వైర విహారం, ప్రజలకు తప్పని తిప్పలు

## పట్టించుకోని అధికారులు



కడప రూరల్ మేజర్ న్యూస్: నగర పరిధిలోని అంగడి వీధి, బాబా నగర్ లో ప్రధాన మురుగు కాలువలో మురుగు తొలగక, మురుగు దుర్గంధం వెదజల్లుతుంది. మురుగునీరు నిలచి ఉండడం వల్ల దోమల ఉత్పత్తి అధికమై, చీకటి పడితే స్వైర విహారం చేస్తుండడం వల్ల, ఇంట బయట నిల్చో లేక కూర్చోలేక దోమల దాటికి నిద్ర కరువైందని స్థానిక ప్రజలు లబోదిబోమంటున్నారు. ఒకపక్క దోమలు, మరోపక్క కాలువ నుండి విషపురుగులు రోడ్డుపై సంచ రిస్తూ, ఇండ్లలోకి చొరబడుతున్నాయని, ఎక్కడ పిల్లలు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందన్న భయాన్ని మహిళలు వ్యక్త పరుస్తున్నారు. కరెంటు పోతే దోమల ధాటికి జాగారం చేయక తప్పదని, దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినవస్తున్నాయి. దోమ కాటు వల్ల జ్వరాలు వస్తే వేలకు, వేలు కూలి నాలి డబ్బులు ఆసుపత్రులకు వెచ్చించాల్సి వస్తుందని, అప్పులు చేయక తప్పడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువలో మురుగునీరు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**దోమలతో నిద్ర కరువైంది**



గలీజ్ నీరు ఇక్కడే ఉండడం వల్ల దోమలు దండిగా ఉన్నాయి. ఇంట్లో రాత్రి ఎక్కడ చూసినా దోమలే, బయటికి వచ్చిన ఉండలేను. దోమల వల్ల చస్తున్నాం, కాలువ లో మురుగు నీరు వెళ్లేలా చేయాలి.

**- రమణ, స్థానికుడు**

# యోగాతో ఆరోగ్య భాగ్యం

## కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి

## నేత్ర క్యాన్సర్‌పై అవగాహన, మారథాన్ ర్యాలీ



కడప - మేజర్ న్యూస్ మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని.. కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా... ఆదివారం ఉదయం కడప ఆర్ట్స్ కళాశాల ఎదుట మాస్టర్ ట్రైనర్లచే యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెఎంసి కమిషనర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని "యోగాంధ్ర క్యాంపెన్ -2025" మాసోత్సవాలు మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగు తోందన్నారు. అందులో భాగంగా యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగాపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగా సనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.

**నేత్ర క్యాన్సర్ పై అవగాహన..**

స్థానిక ఎల్.వి.ప్రసాద్ నేత్ర పరిశోధన కేంద్రం వైద్యులు డా. కావ్య మాధురి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నాగరాజులు.. చిన్న పిల్లల్లో వచ్చే ఐ క్యాన్సర్ పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. అనే విషయాలను వివరించడం జరిగింది. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, డిపివో రాజ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వస్త్రాలు, పుస్తకాలు, పెన్నులు పంపిణి

కడప టౌన్ మేజర్ న్యూస్: నగరంలోని 48 వ డివిజన్ కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా చర్చిలో పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో ఆదివారం భక్తులతో కలిసి యువత వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు పి.మహేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఒకపక్క భగభగ ఎండలు, మరో ప్రక్క అకాల వర్షాలు వరదలు వస్తున్నాయని చెప్పారు.దీంతో దేశానికి వెన్నెముక అయిన రైతు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రజలు పకృతి వైపరిత్యాలు వల్ల వ్యాధుల బారిన పడి అన్ని విధాలుగా నష్టపోతున్నారని తెలిపారు. బాల్య దశలో వున్న వారు భగవంతునికి ప్రార్థిస్తే దేవుడు తప్పకుండా కార్యం జరిపిస్తారని చెప్పారు.అతివృష్టి ,అనావృష్టి లేకుండా రైతులు, ప్రజలందరూ ప్రశాంతంగా సుఖ సౌఖ్యాలతో వుండాలని యేసు క్రీస్తు ఆశీస్సులు అందరు పొందుకోవాలని ప్రార్థించారు.యువతి యువకులకు, విద్యార్థులకు వస్త్రదానంతో పాటు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం బేడ బుడగజంగం సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డి.శ్రీరాములు, దూపం రాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చర్చి ద్వారా అనేకమైన మేలును పొందుకొని మా ప్రజలు ఆధ్యాత్మికంగా ఎదుగుతూ క్రీస్తు దీవెనలు పొందుకుంటున్నా



రని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు పి.రవితేజ, శాంతిరాజు, ఏ.అగస్టిన్, అంజినమ్మ, సుగుణమ్మ, రామంజీనమ్మ, డి.మహేష్ అనేక మంది భక్తులు హాజరై వర్షాలు కురిసి, పంటలు పండాలని, రాజులు, అధికారులు ,ప్రజల క్షేమం కొరకు,సకల జీవుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు

# కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప - మేజర్ న్యూస్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ..**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభా భవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామ న్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం..**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## సిఎస్ఆర్ నిధులు దేనికి, ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలి

## గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

యర్రగుంట్ల మేజర్ న్యూస్ యర్రగుంట్ల పరిసర ప్రాంతాలలో ఉన్న సిమెంట్ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల మహాసభ నిర్వహించారు మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన గాలి చంద్ర మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమల ఏర్పాటు కోసం రైతుల నుండి భూమి, ప్రభుత్వం నుండి రాయితీలు పొంది స్థానికులకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించకుండా పరిశ్రమ నుండి వెలువడే విష వాయువులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు కాలుష్య నియంత్రణ సరిగ్గా చేయకపోవడం వలన ఎర్రగుంట్ల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. కంపెనీ సామాజిక బాధ్యత నిధులు విద్యా, వైద్యం , పర్యా వరణ పరిరక్షణ కోసం ఖర్చు చేయాల్సి ఉన్నప్పటికీ ఖర్చు చేయకుండానే దొంగ బిల్లులు చూపిస్తున్నారని ధ్వజమెత్తారు . సి ఎస్ ఆర్ నిధులు ఏ ఏ పనులకు ఖర్చు పెట్టారో ఎక్కడ ఖర్చు పెట్టారు బహిరంగ పరచాలన్నారు. సిమెంటు పరిశ్రమలలో ఒప్పంద ప్రతిపాదికన కార్మికులను నియమించుకుంటూ చాలిచాలని జీతాలతో శ్రమ దోపిడి చేస్తు న్నారని కార్మికులు జీతాలు పెంచాలని




అడిగితే నిర్దాక్షణంగా కార్మికులను తొలగిస్తున్నారని మండి పడ్డారు . సిమెంటు పరిశ్రమ పరిసర ప్రాంతాల స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పరిసర ప్రాంతాల ప్రజలతో పెద్ద ఎత్తున పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు ఈ మహాసభలలో సిపిఐనియోజకవర్గ కార్యదర్శి ఎమ్ వి సుబ్బారెడ్డి, నాయకులు, భవాని శంకర్, మంజుల, చాంద్ భాష, రమేష్, గంగమ్మ, సరళ, నారాయణ, భాగ్యమ్మ, మల్లి కార్జున, బి ఎం షరీఫ్, దానం, లు పాల్గొన్నారు.సిపిఐ మండల కార్యదర్శి గా శరత్ భారత కమ్యూనిస్టు ( పార్టీ సిపిఐ) మండల మహా సభలో యర్రగుంట్ల మండల కార్యదర్శిగా శరత్తో పాటు 14 మందిని కార్య వర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ఎం వి సుబ్బారెడ్డి తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని మల్లేపల్లి సచివాలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వైద్యులు తెలిపారు. మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి సూచనలతో మల్లెపల్లె సర్పంచ్ చిలమల నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మల్లెపల్లె సచివాలయంలో మైదుకూరుకు చెందిన ఎస్ ఎల్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ మూలె రామ అనిల్ కుమార్‌రెడ్డి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి మండలంలోని చుట్టు పక్కల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రోగులకు అన్ని రకాల చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## పెండింగ్ పనులకు నిధులు కేటాయించండి

### రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వినతి

### టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ కడపలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మహానాడు సభ పరిశీలనకు విచ్చేసినటువంటి రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు ఆదివారం పులివెందుల టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో మహానాడు సభ విజయవంత విషయాలను చర్చించారు. వాటిలో భాభాగంగా పులివెందుల మున్సిపల్ పరిధిలో పెండింగ్ పనులకు నిధులు కేటాయించి పెండింగ్ పనులను పూర్తి చేయుటకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లాలని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకి పెండింగ్ పనుల నివేదికను అందజేసిన పులివెందుల టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంక ట్రామిరెడ్డి నివేదికను అందజేస్తూ నిధులు కేటాయించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలను వైసిపి దగా చేసింది

### మహానాడు గూర్చి వైసిపి నాయకులకు మాట్లాడే అర్హత లేదు

### జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ



కడప రూరల్ మేజర్ న్యూస్: వైసిపి అధికారంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ప్రజలను దగా చేసిందని జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. రోడ్డు, భవనాల అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీనేత పెర్నినాని మహానాడును దగానాడుగా వాక్యానించడం హాస్యాస్పందంగా ఉందన్నారు. మహానాడు గూర్చి మాట్లాడే అర్హత లేనివారు కూడా మాట్లాడుతున్నారని చెప్పారు. నిజంగా ప్రజలను దగా చేసింది ఎవరో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఐదేళ్ల పాలనలో గుంతలు, గోతులుగా రోడ్లను చేసి దగా చేశారని, అధికారంలోకి రాగానే అవ్వ తాతలకు రూ, నాలుగు వేలు ఇస్తామని, ఐదు వాయిదాలుగా పెన్షన్‌లో దగా చేశారని ఎత్తి చూపారు. నాలుగు వేలు ఇస్తానని చెప్పిన చంద్రబాబు చెప్పిన రోజు నుండి లెక్కలేసి నాలుగు వేలుతో కలిపి ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ అమలు చేశామని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి తట్టెడు మట్టి ఎత్తలేదని, రైతు సంక్షేమంపై వైసీపీ ఏనాడు దృష్టి సారించ లేదన్నారు. రైతాంగానికి నీరిచ్చే దిశగా ప్రాజెక్టుల పూర్తికి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. పంచాయితీల అభివృద్ధికి ఒక్క పైసా నిధులు విడుదల చెయ్యకపోగా, కేంద్రం పంచాయితీల అభివృద్ధికి విడుదల చేసిన నిధులు దారి మళ్లించి, గ్రామాల అభివృద్ధిని నిర్వీర్యం చేసింది ఎవరో చెప్పాలని ఆయన నిలదీశారు. సర్పంచులను రోడ్లు ఎక్కించిన ఘనత వైసీపీ దే అన్నారు. గౌరవ సభను కౌరవ సభగా మార్చి స్త్రీని అగౌరవంగా మాట్లాడారు అన్నారు. మేము గౌరవిస్తాం, అది మీకు, మాకు ఉన్న వ్యత్యాసం అన్నారు. లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో బయటికి వస్తారని, శిక్ష నుండి తప్పించుకోలేరని, లిక్కర్ మనీ ఎక్కడికి చేరింది, అందరికీ తెలుసన్నారు. పేదలకు అందాల్సిన చౌక బియ్యాన్ని సిగ్గు లేకుండా అమ్ముకు తింటారా అని నిలదీశారు. పార్టీ నాయకుడు అరెస్ట్ అయితే నీ పరిస్థితి ఏంటో , తెలుసుకొని పేర్ని నాని మాట్లాడడం నేర్చుకో అని హితబోధ చేశారు. ఈ సమావేశంలో టిడిపి మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన 1992- 93 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణంలో ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా గురువులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు మునిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మనోహర్ రెడ్డి, మైసూరయ్య, పాఠశాల వృత్తి విద్య ఉపాధ్యాయులు చంద్రబాబుళరెడ్డి లను పూర్వ విద్యార్థులు వాయిద్యాలతో పూలమాలలతో స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా గురువులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 32 సంవత్సరాల తర్వాత చదువు చెప్పిన గురువులను గుర్తించుకొని ఇంత ఘనంగా సత్కరించిన 1992 - 93 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడం సంతోషకరమన్నారు. అంతకన్నా ముందు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. చివరగా ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రత్యేకంగా కృషి చేసిన మహమ్మద్ రఫీ శ్రీనివాసులు, శివారెడ్డి, వినయ్ కుమార్, జార్జి, గంగరాజులను తోటి పూర్వ విద్యార్థులు సత్కరించారు.



## జి ఎస్ మూర్తికి ఘన సన్మానం

కడప రూరల్ మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం లీగల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమింపబడ్డ, ప్రముఖ న్యాయవాది జి ఎస్ మూర్తిని, జిల్లా బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజు ఆదివారం కలిసి పూల బొకే అందించి, దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు, గంధం ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి, బలిజ కాపు కులస్తులకు ఎన్నో సేవలు అందించిన జిఎస్ మూర్తికి సముచిత స్థానం కల్పించిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు, యువ నేత లోకేష్‌కు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## తపాలా ఉద్యోగుల సమస్యలపై అహర్నిశలు కృషి

### జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఆదివారం నాడు ఎఫ్‌ఎన్‌పిఓ సర్కిల్ సమావేశలో ముఖ్యఅతిథిగా వాసిరెడ్డి శివాజీ ఆధ్వర్యంలో ఢిల్లీ సర్కిల్ సమావేశం విజయవంతంగా నిర్వహించినట్లు సెక్రటరీ జనరల్ ముజఫర్ పత్రిక ముఖంగా తెలియజేశారు. అనంతరం సక్కుల నాయకులు సమస్యలపై ప్రసంగించడం జరిగింది. కార్యక్రమం ముఖ్య అతిథి శివాజీ మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల సమస్యలపై అహర్నిషనులు కృషి చేస్తానని తెలియజేశారు. ఢిల్లీ సర్కిల్ నందు నూతనంగా జాయిన్ అయినటువంటి పోస్ట్మాన్ ఉద్యోగుల సమస్యలు అడ్మినిస్ట్రేషన్‌తో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ సి ఉద్యోగుల వెల్ఫేర్, హెల్త్ కార్డ్స్, బెనిఫిట్స్ సౌకర్యాలపై కృషి చేస్తున్నట్లు జనరల్ సెక్రెటరీ శివాజీ పత్రిక ముఖంగా తెలియజేశారు. ఢిల్లీ సర్కిల్ నందు సర్కిల్ కాన్ఫరెన్స్లో నూతన పోస్ట్ మాన్ల మెంబర్షిప్ యూనియన్ బలోపేతానికి, సమస్యల పరిష్కారానికికృషి చేయటం జరుగుతుందని తెలిపారు.

## అనాధ అంధవిద్యార్థిని చదువుకు మానవతాసభ్యుల ఆర్థికసాయం

### మానవత - అభాగ్యుల జీవితాలకు భవిత ... మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం, చిన్నన్నరూముల రోడ్డులో ఉన్న పెన్షనర్ల కమ్యూనిటీ భవనంలో మానవత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నెలవారి సమావేశంలో భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. తదుపరి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుచేయాలని సభ్యులు తీర్మానించారు. రిటైర్డ్ టీచర్ భరద్వాజ రెడ్డి సభ్యులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. అనంతరం పులివెందుల పట్టణం రోటరీపురానికి చెందిన వల్లెపురోజా అనే అంధవిద్యార్థిని బిఈడి చదువు కొరకు మానవతాసంస్థ సభ్యులు సంయుక్తంగా 21వేల రూపాయలు సంస్థ కార్యవర్గసభ్యుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. తల్లిదండ్రులు లేని అనాధ అంధవిద్యార్థి ఉన్నత విద్యకై ఆర్థిక సహాయం అందించిన మానవతాసంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవతాసంస్థ శాశ్వత సభ్యులు లింగాల చంద్రశేఖరరెడ్డి, మానవతాసంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి కె.గంగిరెడ్డి, కోశాధికారి బండి హరిశ్చంద్రారెడ్డి, రీజనల్ కన్వీనర్ వార్త చంద్రశేఖర్ రెడ్డి, వికలాంగులసంఘం రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, లింగాల చంద్రశేఖర్ రెడ్డి, శిరిగిరెడ్డి విశ్వనాథరెడ్డి, బండిశివరామిరెడ్డి, అంగడినాగేంద్ర, కృష్ణమూర్తి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శంభురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ మంత్రిని కలిసిన ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు



కడప సిటీ మెజర్ న్యూస్. కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహా నాడు కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్ల కోసం కడపకు వచ్చిన సందర్భంగా ఇరిగేషన్ గెస్ట్ హౌస్ నందు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కడప జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసు కెళ్లారు. నీటిపారుదల శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రమోషన్స్ లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీఎన్జీవో కడప సీటీ కార్యదర్శి సైలెశ్వే రెడ్డి, సీటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, కాటమయ్య తోపాటు, ఇరిగేషన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు

# గూడూరు ప్రసాదును పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల బలిజ సంఘం నాయకుడు గూడూరు ప్రసాద్ కు యాక్సిడెంట్ జరిగి వైద్య చికిత్సల అనంతరం తన నివాసం వద్దకు వచ్చిన ప్రసాదును పులివెందుల పురపాలక ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు పరామర్శించరు. వివరాలు వెళితే గత కొద్ది రోజుల కిందట పులివెందుల నుండి అనంతపురం తన సొంత పనుల పై వెళుతుండగా మార్గమధ్యంలో ఇనోవా కారు యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అనంతపురం ఒక ప్రైవేట్ హాస్పిటల్కు చేర్చగా అక్కడ ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్య చికిత్సల కోసం బెంగళూరులో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్సలు పొంది తన నివాసం వద్దకు వచ్చిన గూడూరు ప్రసాద్ ను వైయస్ మనోహర్ రెడ్డి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుంటూ పలు సూచనలు సలహాలు అందిస్తూ జాగ్రత్తగా ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ నాయకులు యారవ వెంకటసుబ్బయ్య, సోపాల వీర, బ్యాటరీల ప్రసాద్, తోటం శెట్టి హరి, రామాంజనేయులు, ఫోటో స్టూడియో హరి, కుళ్లాయప్ప, భాకరాపురం కౌన్సిలర్ , ఎక్స్ కోఆప్షన్ బాబయ్య, ఇతర నాయకులు కలిసి పరామర్శిస్తూ వారి ఆరోగ్యం భగవంతుని దయవల్ల కుదుటపడి అందరితో మామూలుగా కలిసి తిరిగే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

# డివైఎఫ్ఐ మోడల్ డీఎస్సీ పరీక్షను సద్వినియోగం చేసుకోండి




జమ్మలమడుగు మేజర్ న్యూస్: డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 28 న జరిగే మోడల్ డీఎస్సీ పరీక్షను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జమ్మలమడుగు మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్ష కరపత్రాన్ని జమ్మలమడుగులో ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ముందుగా మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ వారికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. పోరాటాలు,ఉద్యమాలు వంటి మాత్రమే కాకుండా నిరుద్యోగులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం అన్నారు. అభ్యర్థులకు రేపు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు నమూనా డీఎస్సీ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుంది అన్నారు. అందరూ ఈ నమూనా పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28 నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్షలో నిరు ద్యోగ అభ్యర్థులందరూ పాల్గొని పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ పరీక్ష కేవలం ఎస్జిటి అభ్యర్థులకు మాత్రమే నిరుద్యోగ అభ్యర్థులు గమనించాలని కోరారు. ఈ ప్రశ్న పత్రాన్ని ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేత తయారు చేయబడుతుందని రేపు ప్రభుత్వ నిర్వహించే డీఎస్సీ పరీక్షకు ఈ నమూనా పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పరీక్ష జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ అభ్యర్థులు గమనించాలని కడపలో వెంకట సాయి కోచింగ్ సెంటర్ యుటిఎఫ్ భవన్ నందు ప్రొద్దుటూరు సృజన్ కోచింగ్ సెంటర్ నందు జమ్మలమడుగు ఎస్వీ డిగ్రీ కాలేజ్ నందు బద్వేలు గౌతం కాలేజీ నందు పరీక్ష కేంద్రాలుగా నిర్వహించడం జరుగుతుందని పేర్లు కూడా 50 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు కడప 9912758515, 966664330, ప్రొద్దుటూరు 8008087023, జమ్మలమడుగు 9912758515,9100995538, బద్వేలు 9059414222, 779950626227, ఫోన్ నెంబర్లను సంప్రదిం చాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు సుభాన్ నాయకుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కప్‌లో టీ తాగుతున్నారా?

## క్యాన్సర్ వచ్చే ప్రమాదం ... గాజులో గ్లాసులు టీ ఇవ్వాలి



దువ్వూరు, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ కప్ లో టీతాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందనే వాదనకు మద్దతు ఇవ్వ డానికి పరిమిత శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. అయినప్పటికీ, ప్లాస్టిక్ కప్పుల నుండి వేడి పానీయాలు తాగడం గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, ఎందుకంటే వేడి ప్లాస్టిక్ లోని రసాయనాలు ద్రవంలోకి లీక్ అయ్యేలా చేస్తుంది. ప్లాస్టిక్ కప్పులను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రసాయనాలు, బిస్ ఫినాల్ ఎ (బిపిఎ) మరియు థాలేట్స్ వంటివి, హార్మోన్ల అంతరాయాలుగా గుర్తించబడ్డాయి. ఈ రసాయనాలు శరీరంలోని సహజ హార్మోన్ల పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి, ఇది క్యాన్సర్ సహా వివిధ ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ప్లాస్టిక్ కప్పుల వాడకం, క్యాన్సర్ ప్రమాదం మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని చూపించే అధ్యయనాలు పరిమితం. అయితే, కొన్ని అధ్యయనాలు బపిఏ వంటి ప్లాస్టిక్ లలోని రసాయనాలకు గురికావడం వల్ల రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, ఇతర హార్మోన్-సంబంధిత క్యాన్సర్ల ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి. ప్లాస్టిక్ కప్పుల వాడకం క్యాన్సర్ ప్రమాదంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యలలో ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు. పునరుత్పత్తి సమస్యలు ఉ న్నాయి. ప్లాస్టిక్ కప్పులు సాధారణంగా పాలీ స్టైరిన్ (స్టైరోఫోమ్), పాలీప్రొఫైలిన్ వంటి వివిధ రకాల ప్లాస్టిక్ లతో తయారు చేయబడతాయి. పాలీ స్టైరిన్ వేడిచేసినప్పుడు స్టైరిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది. ఇది క్యాన్సర్ కారకంగా పరిగణించబడుతుంది. పాలీప్రొఫైలిన్ సాధారణంగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. అయితే ఇది వేడిచేసినప్పుడు ఇతర రసాయనాలను కూడా విడుదల చేయవచ్చు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి, ప్లాస్టిక్ కప్పులలో వేడి పానీయాలు తాగడం మానుకోవడం మంచిది. బదులుగా, గాజు, సిరామిక్ లేదా స్టెయిన్లెస్ స్టీల్ వంటి ఇతర పదార్థాలతో చేసిన కప్పులను ఉపయోగించడం మంచిది. ఇప్పటికైనా టీ అంగళ్లలో గాజు గ్లాసులు బాగా వేడి నీళ్లతో కడిగి టీ తాగే వారికి గాజు గ్లాసుల్లో టీ ఇస్తే మంచిదని ప్రజలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు ప్లాస్టిక్ టీ గ్లాసులు తయారు చేయకుండా అనుమతులు నిలుపుదల చేయాలని ప్రజలు తెలుపుతున్నారు. ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకపోతే వారు తయారు చేయరు కదా అని అంటున్నారు. టీ షాపులలో గాజు గ్లాసులోనే కాఫీ, టీ ఇవ్వాలని ప్రజలు సూచిస్తున్నారు

# రోహిణి కార్తె ప్రారంభం.. రోళ్లు పగిలే ఎండల్లేవు!



కలసపాడు మేజర్ న్యూస్ ఈ సారి వేసవికాలం వర్షాకాలంలా మారింది. క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు పరిస్థితులే మారిపోయాయి. నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. సాధారణంగా రోహిణి కార్తెలో రోళ్లు (బండలు) పగిలేలా ఎండలు ఉంటాయని నానుడి. నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది. మరోవైపు కాలం ముందే వచ్చేసిందని, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేస్తాయేమోనని కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

# మానవతా సేవలు మరువలేనివి



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఎర్రగుంట్ల శాఖ నెలవారి సమావేశం ఆది వారం ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక గౌతమ్ స్కూల్ నందు చైర్మన్ రఘురాం రెడ్డి అధ్యక్ష తన నిర్వహించారు. ప్రపంచశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం చైర్మన్ రఘురాం రెడ్డి సార్ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ పారిశ్రామిక వేత్త సానేపల్లి రవి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ కోసం మానవతా చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ సేవలో తాను కూడా పాలుపంచుకుంటానని ప్రత్యేక సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సమావేశం అనంతరం ఇబ్బందుల్లో ఉన్న పులిగేటి శ్రీను వెంకట లచ్చుమ్మ వృద్ధ జంటకు ఆర్థిక సాయం అందించేందుకు కమిటీ వెళ్లి పరిశీలించింది. వారికి నిత్యాసర సరుకులను ఇచ్చేందుకు తీర్మానించింది. వారికి 4000 రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులను కమిటీ ఇంటికి వెళ్లి అందజేసింది. అలాగే మానవత సభ్యులు వ్యక్తిగతంగా 3000 రూపాయలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిచ్చమ్మ కుటుంబానికి పునరావాసం కల్పించాలి

## ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ దళితులైన వృద్ధ మహిళలు నివాసముంటున్న ఇంటిని నిలువునా కూల్చి వాళ్లను రోడ్డుపాలు చేసిన, బాల గురవయ్య, వారి కుమారులు కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, పిచ్చమ్మకు తక్షణమే న్యాయం చేయాలని, రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. దళితులు అందులోను వృద్ధులైన మహిళలు 85 నివాసం ఉన్న ఇంటిని వారికి ఎటువంటి ముందస్తు నోటీసులు సమాచారం అందించకుండానే ఉన్నపలంగా ఇంటిని బలవంతంగా, దౌర్జన్య కారులే సామాన్లను, వృద్ధ మహిళలను లారీలో వేసి ఎక్కడికో తరలించకపోయారని, నేటికీ కూడా ఆసమానుల జాడ తెలియలేదని ఉన్న ఇంటికి వారే తాళం వేయడం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడమేనని ఆయన అన్నారు. ఇంటికి తాళం వేసిన విషయాన్ని జిల్లా ఎస్పీ, రిమ్స్ సీఐ దృష్టిలో ఉండగానే దానిపై విచారణ చేస్తున్న సమయంలోనే దుండగులు రెచ్చిపోయి అంతటితో ఆగకుండా బుధవారం జెసిపిలతో పిచ్చమ్మ ఇంటిని కూల్చడం ద్వారా పిచ్చమ్మ వారి కుటుంబం రోడ్డున పడ్డారని, దీని ద్వారా పిచ్చమ్మ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుందని వెంటనే పిచ్చమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షాన ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ఇంటి పైన పిచ్చమ్మకే పూర్తి అధికారం కలదని, ఈ ఇల్లు ఎవరికీ అమ్మలేదని తప్పుడు పత్రాలతో విలువైన పిచ్చమ్మ ఇంటిని దౌర్జన్యంగా సొంతం చేసుకోవాలని చూస్తే ఉపేక్షించేది లేదని, ఒకటి రెండు రోజుల్లో పిచ్చమ్మకు తాత్కాలిక నివాసాన్ని ఏర్పరుస్తామని ఆయన తెలిపారు.

సూర్య

KADAPA కడప జిల్లా

26- 05 - 2025 సోమవారం

# ఆధునిక ఆధ్యాత్మిక సాహిత్య శిల్పి 'మల్లికార్జున రెడ్డి'

## డిఆర్వో ఎం.విశ్వేశ్వర నాయుడు



కడప టౌన్ (మేజర్ న్యూస్):– రామాయణ,భారత, భాగవతాల్లోని పాత్రలను ఆధునిక దృక్పథంతో తీర్చి దిద్దిన ఆధ్యాత్మిక సాహిత్య శిల్పి ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు కొనియా డారు.ఆదివారం శ్రీ రామకృష్ణ వాన ప్రస్థాశ్రమం, శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్యాత్మిక జ్ఞాన మందిరంలో ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన ' రామాయణ, భారత,భా గవతాల్లో కొన్ని పాత్రలు ' పుస్తక పరిచయ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఆర్.ఓ మాట్లాడుతూ ఈ గ్రంథంలో మల్లికార్జున రెడ్డి వినాయకుని వైభవాన్ని, పురంజన, కపిలో పాఖ్యానాల్లో ఉన్న అంతరా ర్థాలను,దివ్యాంశ సంభూతుడైన హనుమంతుని చరిత్రను, త్యాగానికి ప్రతీకగా భరతుడు, మానవ త్వానికి మిత్రత్వానికి సంకేతంగా నిలిచిన సుమిత్ర పాత్రలను అద్భుతంగా మలిచారన్నారు. డాక్టర్ జి.వి సాయి ప్రసాద్ పుస్తక పరిచయం చేస్తూ పురాణేతిహాసాల పాత్రల గుణశీలాలను ఉదాత్త రీతిలో అనుశీలించి విశ్లేషించి ఆయా వ్యక్తులను ఎందుకు ఆరాధించాలో నిరూపించారని, శంతనుడు, పాండురాజు, పరీక్షిత్తు ద్రౌపది మొదలైన వారి వెలుగులను ప్రజ్వలితం చేసి కాంతిపంజాల ను మూల మనకు అందించారని అన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన బాబు రెడ్డి మాట్లా డుతూ అచ్చమైన జ్ఞానానందం పొందడానికి మల్లికార్జున రెడ్డి యోగ్యమైన ఆధ్యాత్మిక మార్గాన్ని ఎన్నుకున్నారన్నారు. విశిష్ట అతిథి జి.వెంకట సుబ్బారెడ్డి తన ప్రసంగం లో మహా గ్రంథాల్లోని కొన్ని పాత్రలను స్వీకరించి ఇప్పటి కాలంలో ఆ పాత్రల ప్రయోజనం ఏమిటో వివరించి చెప్పారన్నారు. మరో అతిథి బి.శివరామిరెడ్డి మాట్లాడుతూ రామాయణ, భారత, భాగవతాలు ఏ కాలానికి చెందిన వైన పూజనీయమైనవేనని మల్లికార్జున రెడ్డి వాటిలో పది పాత్రలు తీసుకుని అద్భుతంగా రాశారన్నారు. ఆత్మీయ అతిథి లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున రెడ్డి జిల్లాలో ఎన్నో సాహిత్య కార్యక్రమాలు చేస్తూ కూడా మరెన్నో విలువైన గ్రంథా లను రాశారని ప్రశంసించారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులందరిని ఘనంగా సన్మానించారు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి స్పందిస్తూ పురాణ పాత్రలను నేటి కాలానికి అన్వయిస్తూ ఈ వ్యాసాలను రాశారని, ప్రతి ఒక్కరి జీవితంలో ఈ పాత్రలతో ఏదో ఒక విధంగా సమన్వయం ఉంటుందని, జ్ఞాన బోధ తో పాటు ఉత్తమ జీవన విధానానికి ఈ పాత్రలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ తవ్వా వెంకటయ్య, జీవ కళ సత్య నారాయణ, బల్లాని శివరాం, నాగిరెడ్డి వానప్రాస్థశ్రమ సభ్యులు పాల్గొన్నారు

# దర్బార్ స్ట్రీట్ ది కేఫ్ ప్రారంభించిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ డిసిఎస్ఆర్ కాలనీలో విష్ణు వర్ధన్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన దర్బార్ స్ట్రీట్ కేఫ్‌ను ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ యర్రగుంట్ల బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ కేఫ్ ప్రొద్దు టూరు పట్టణ వాసులే కాక యర్రగుంట్ల వైపు ప్రయాణించే వారికి విచ్చేసేందుకు అనువుగా వుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వివిఎస్ ముక్తియర్, 19వ వార్డ్ కౌన్సిలర్ మునీర్, కొత్తపల్లి వార్డ్ మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జగన్, అవినాష్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

## పులివెందుల వైకాపా నాయకులు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ నూర్భాష మాజీ ఛైర్మెన్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, పట్టణ కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఒక పసికూన పై అఘాయత్యం జరిగితే ఖండించే నోరు లేని ఒక పెద్దమనిషి త్వరలో జగన్ ,అవినాష్ జైల్ కు వెళ్తారు తద్వారా మా అరాచకాలు మరింత పేట్రేగుతాయి అని గొంతు చించుకుని అరవడం చూస్తే , ఆ పెద్దమనిషి కి పదవులపై అధినాయకుడి మెప్పు పై ఉన్న నిబద్ధత ప్రజా సమస్యల పై లేకపోవడం చాలా బాధాకరం, జగన్ అవినాష్ అరెస్ట్ ల గురించి మాట్లాడకపోతే బీటెక్ రవి ని ప్రజల తో పాటు టీడీపీ నాయకత్వం కూడా మర్చిపోతుంది, అందుకే రాష్ట్రం లో ఏ సమస్యలు లేనట్లు తన గుర్తింపు కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ తపన పడుతున్నాడు, వైసీపీ కార్యకర్త దగ్గర నుంచి వైసీపీ ఎమ్మెలే ఎంపీ చివరకు అధినేత వైయస్ జగన్ వరకు అందరిని అక్రమ కేసు లలో ఇరికించి జైలు కి పంపి ఇబ్బందులకు గురి చేయడం రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు ,జరగని మద్యం కుంభకోణాన్ని జరిగినట్లు,ఏ మాత్రం ఆధారాలు లేని ఒక కల్పిత కోణాన్ని సృష్టించి చిరుద్యోగులను బెదిరించి అబద్ధపు వాంగ్మూలాలు నమోదు చేసి కక్షపూరిత రాజకీయ కుట్ర తో జగన్ మోహన్ రెడ్డి ని అరెస్ట్ చేయించాలని తాపత్రయ పడుతున్నారు. జగన్ మొన్న ప్రెస్ మీట్ పెట్టి చాలా విపులంగా మద్యం అమ్మకాల గురించి నిజాలు నిర్భయంగా కళ్ళకు కట్టినట్టు మాట్లాడితే ఇంతవరకు దానికి టీడీపీ నుంచి కౌంటర్ ఇచ్చే నాథుడే లేడు ఇకపోతే వివేకానంద రెడ్డి హత్య కేసు లో ఏదో సెల్ టవర్ శాస్త్రీయత అంటూ అధికార పార్టీ పెద్దలంతా కలిసి ఢిల్లీ స్థాయిలో రాయించిన అఫిడవిట్ లో సంతకం పెట్టిన అధికారి కంటే బిటెక్ రవికే ఎక్కువ శాస్త్రీయత తెలిసినట్లు మాట్లాడారు. దానిలో పులివెందుల లో ఉన్నదే 4 టవర్ లు దాదాపు 80 వేల మంది ఆ టవర్ డంప్ క్రిందే ఉంటారు, దాదాపు వైఎస్ కుటుంబీకుల స్వగృహాలు తో పాటు 10 వేల గృహాలు ఉన్న భాకరాపురం లో హత్య జరిగితే భాకరాపురం టవర్ క్రింద ఉన్న 10 వేల గృహాల లో నివసించే వారంతా హత్యతో సంబంధం ఉన్నవారు అవుతారా, ఇప్పటికైనా వైసీపీ నాయకులు జైలుకు పంపితే తప్ప మీ భవితవ్యం ఉండదు అనే భావన లోనుంచి బయటకు వచ్చి ప్రజా సమస్యలపై, పులివెందుల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని టిడిపి నాయకులకు హితవు పలికారు.



# భూమి అన్యాక్రాంతంలో నిజం లేదు

## అపరిమిత భక్తి భావంతోనే అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం

## ఆలయ వ్యవస్థాపకుడు షరీఫ్



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం కదిరి రోడ్డులోని 170, 171 సర్వే నంబర్లు గల భూమిని తాను అన్యాక్రాంతం చేశానని దినపత్రికలో ప్రత్యర్థు లు ఇచ్చిన ప్రకటనపై ఎలాంటి నిజం లేదని అపరిమిత భక్తి భావంతోనే అభయ ఆంజ నేయ స్వామి ఆలయ నిర్మాణం పూర్తిచేసుకుని నేటికీ విశేష పూజలు అందుకొని ఆలయ వ్యవస్థాపకుడు షరీఫ్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పత్రిక లకు ఇచ్చిన సమాచారం మేర కు రాళ్ల బండి శ్రీనివాస( ప్రభుత్వ ఉపాధ్యా యుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి) ఇచ్చినటు వంటి ప్రకటన పూర్తి సత్యదూరం అని గతంలో ఇదే భూమిపై సదరు సుబ్బరా మయ్య కుమారుడు ప్రకాష్ చే పులివెందుల స్టేషన్ లో ఫోర్జరీ సంతకాలతో భూమిని పొందా నంటూ చేసిన ఫిర్యాదులో 14 రోజు లు రిమాండ్ అనం తరం బయటికి రాగా అదే ఫిర్యాదు అందిం చిన ప్రకాష్ కుటుంబ సభ్యులు సదురు రాళ్ల బండి స్వామి చెప్పుడు మాటలు విని అక్రమ కేసు బనాయించామని తెలుపుతూ సదర్ కేసును క్షమాపణ చెప్పి విత్ డ్రా చేసుకోవడం జరిగిందని, అయినప్పటికీ రాళ్ల బండి స్వామి నేటికీ నాపై కక్షపూరితం గా వ్యవహరిస్తూ దురుద్దేశ పూర్వకంగా అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని, కొందరు వ్యక్తులతో బెదిరించారని ఆలయ అభివృద్ధికి అనేక విధాలుగా దాతలను అర్జిస్తూ భక్తులకు అనుకూలమైన సౌకర్యాలను కల్పించేందుకు కళ్యాణ మండప నిర్మాణానికి పాద ఆధ్వర్యం లో అడుగులు పడగా సదరు కార్యక్రమానికి కూడా రాళ్ల బండి శ్రీనివాస్ అడ్డుపడి నిలుపుదల చేయడం జరిగిందని, ఏది ఏమైనప్పటికీ సదురు సర్వేనెంబర్ లో గల భూమిని అన్యాక్రాంతం ఎక్కడ చేయలేదని నేటికీ సంరక్షిస్తూ సాగులోనికి తెచ్చేందుకు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నానని, భగవంతునిపై భారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని, కాపులాదారునిగా నియ మించామని చెప్పుకుంటున్న సదరు ప్రభుత్వ ఉద్యోగి, అదే ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తున్న నన్ను ఏ విధంగా కాపలాదారుగా నియమి స్తారో వారికే తెలియాలన, ఆలయ అభివృద్ధికి సంబంధించి చేస్తున్నటువంటి పనులన్నీ బహిర్గతమైనవేనని వీటిని తెరచాటుగా నిర్వ హించడం లేదని, సాగు ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయ డం జరుగుతుందని తెలియజేశారు. సర్వేనెం బర్ రాళ్లబండి శ్రీనివాస్‌కు ఎటువంటి హక్కు లు ఆధారాలు కలిగి ఉంటే చర్చకు సిద్ధం.

# పుస్తకం సమాజాన్ని, ఆలోచనలను మారుస్తుంది

## కథా రచయిత పలమనేరు బాలాజీ




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పుస్తకం సమాజాన్ని, ఆలోచనలను మారుస్తుందని రాష్ట్ర తెలుగు భాషా పురస్కార అవార్డు గ్రహీత పలమనేరు బాలాజి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పిల్లల కథా వర్క్ షాప్ కథావసంతం 2కె25 రెండవరోజు ముగింపు కార్యక్రమం ఆదివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జెవివి ఆఫీసు నందు జరిగింది. ఈ కార్యక్రమంలో కథల్లో సామాజిక సంబంధాలు అనే అంశంపై పలమనేరు బాలాజి మాట్లాడుతూ జీవితాల్లో అనేక కథలు దాగున్నాయని వాటిని కథల్లో చెప్పగలిగితే సమాజాన్ని ప్రభావితం చేయవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని చలనం ద్వారా వారిలోని సృజనను బతికించుకోవాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి, పబ్లికేషన్స్ కన్వీనర్ డాక్టర్ దార్ల బుజ్జిబాబు కథల్లో తార్కిక దృష్టి అనే అంశంపై మాట్లాడుతూ కాల్పనిక సాహిత్యంలో కథారచన చేసే సమయంలో తార్కికతకు అందని ఊహలు కథ చెప్పేందుకు ఉపకరిస్తాయని, కథలో ప్రధాన అంశాన్ని చెప్పేందుకు తోడ్పడే ఊహలో తార్కికతను కాక కథాంశం నెరవేర్చే ప్రయోజనం చూడాలని చెప్పారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పి. విజయ పిల్లలకు పప్పెట్ షో ల ద్వారా దురాశ దుఃఖానికి చేటు, నాన్నా పులి అనే రెండు కథలు ని ప్రదర్శిస్తూ విజువలైజేషన్ ఎలా చేయవచ్చో వివరించారు. పప్పెట్ షో ద్వారా పిల్లల ఆలోచనలను, వారిలోని సృజనాత్మకతను పెంపొందించవచ్చని అన్నారు. కథా రచయిత, రేడియో మరియు టెలివిజన్ ప్రజెంటర్ మాధవీకళ మాట్లాడుతూ పిల్లల విజువలైజేషన్ ను కామిక్స్ పిల్లలకు ఎలా అలవాటు చేయగలవో వివిధ కామిక్ పాత్రల ద్వారా సోదాహరణంగా వివరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ కథావసంతం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక గౌరవ సలహాదారులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి వచ్చిన రచయితలందరికీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కవి కాశీవరపు, విరసం వరలక్ష్మి, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు మురళీగుప్త, జిల్లా నాయకులు రాజేష్, శిరీష, వేంపల్లి రాజశేఖర్, ఉషారాణి, మధుసూధన్ రెడ్డి, మీనా, దేవానంద్, జుబేదా, భరత్ నరసింహ, గౌతమ్, సోయబ్, గురు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన పిల్లల దినోత్సవం



కడప, మేజర్‌న్యూస్: మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంచార్జ్ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్ వెంకటేశ్వరరావు, సి.ఆసిఫా సుల్తానా, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు "తప్పిపోయిన పిల్లల దినోత్సవం" సందర్భంగా ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు న్యాయ విజ్ఞాన సదస్సు ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1979, మే 25న న్యూయార్క్‌లో పాఠశాలకు వెళుతున్న ఆరేళ్ల పిల్లవాడైన ఎటాన్ పాట్జ్ అదృశ్యమయ్యాడు. ఎప్పటికీ ఛేధించలేని మిస్టరీగా ఆ కేసు మిగిలిపోయింది. 1983లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25ను ఎటాన్ పాట్జ్ జ్ఞాపకార్ధంగా జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు. 2001, మే 25న మొట్టమొదటి సారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. తప్పిపోయిన పిల్లల, అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2001 నుండి 6 ఖండాల్లోని 20కి పైగా దేశాల్లో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 1998లో యున్కెటెడ్ స్టేట్స్ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఐసీఎంఈసీ) అనే సంస్థ ప్రారంభించారు. పిల్లల అపహరణ, పిల్లలపై ల్కెంగిక వేధింపులు, పిల్లల దోపిడి లేకుండా ప్రపంచాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి పనిచేస్తున్న లాభప్రేక్షలేని సంస్థ ఇది. అల్బేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెలారస్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, చిలీ, కోస్టారీకా, ఈక్వడార్, జర్మనీ, గ్రీస్, గౌతమాలా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, లుధియానా, మెక్సికో, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రష్యా, సెర్బియా, దక్షిణ కొరియా, స్పెయిన్, త్కెవాన్, యున్కెటెడ్ కింగ్‌డమ్, యున్కెటెడ్ స్టేట్స్ వంటి 29 దేశాలు ఈ ఐసీఎంఈసీ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అపహరణ సమస్యను గుర్తించడానికి, పిల్లలను సంరక్షణకు తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఐసీఎంఈసీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తప్పిపోయిన పిల్లల దినోత్సవం 2025 థీమ్: "తప్పిపోయిన మా పిల్లలను ఇంటికి తీసుకురావడం." చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి మొదలగు అంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్లు ప్రవీణ్ కుమార్ మరియు రవితేజ, మెడికల్ ఆఫీసర్ జె లక్ష్మి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు

### వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల రింగ్ రోడ్డు శిల్పారామం రోడ్డు నందు సాయి బృందావన్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం కావేటి వారి వివాహ వేడుకలకు వైకాపా నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కావేటి బాబు మహాలక్ష్మి ప్రత్యేక వివాహ ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులైనటువంటి మానస, మహేష్‌లను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో కావేటి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, ఎక్స్ కౌన్సిలర్ చలపతి, చెన్నకేశవులు, ఎస్టీ నాయకులు, నారాయణ పోస్ట్ బాలయ్య, కౌన్సిలర్ మల్లికార్జున, ఇతర ఎస్టి నాయకులు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## విందులో పాల్గొన్న ఎంపీపీ వీరనారాయణరెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ పోలేరమ్మ అమ్మ వారి గుడి వద్ద మారంరెడ్డి రామ నారాయణరెడ్డి, రమణమ్మ సర్పంచ్ (కొమరోలు మండలం) శ్రీ పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం మొక్కు చెల్లించుకున్నారు . ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠంలోని రెడ్ల అన్నదాన సత్రంలో ఏర్పాటుచేసిన విందుకు బ్రహ్మంగారి మఠం ఎంపీపీ వీర నారాయణరెడ్డి, కొమరోలు ఎంపీపీ రమణారెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ నాగేశ్వర రెడ్డి తో సహ మండల వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎంపీటీసీ రామయ్య, పాలరామిరెడ్డి, జోగయ్య, తిప్పన నాగార్జున, లక్ష్మీ నరసయ్య, తదితరులు హాజరయ్యారు.

## బిసి జిల్లా యవజన అధ్యక్షుడుగా చల్లా బాలాజీ ఎన్నిక



వేంపల్లె, మేజర్‌న్యూస్: జాతీయ బిసి సంక్షేమ సంఘం యవజన అధ్యక్షుడుగా చల్లా బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికలలో భాగంగా ఆదివారం వేంపల్లెలో జాతీయ బిసి సంక్షేమ సంఘం సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా గౌరవ అధ్యక్షుడుగా బత్తల ఆదినారాయణ, జిల్లా యవజన అధ్యక్షుడుగా చల్లా బాలాజీ, సంయుక్త కార్యదర్శిగా బత్తుల చలపతి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గా ఎం. నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యుడుగా వెంకట సుబ్బయ్య, పులివెందుల నియోజకవర్గం గౌరవ అధ్యక్షులుగా వి.రత్తయ్యను ఎన్నుకున్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గం అధ్యక్షులుగా వల్లెపు బుజ్జి బాబు, ఉపాధ్యక్షుడుగా వి. రామచంద్ర, పులివెందుల నియోజకవర్గం ప్రచార కమిటీ చైర్మన్‌గా ఎం. గంగోజి, వేంపల్లె మండలం అధ్యక్షుడుగా వల్లెపు వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షుడుగా జి. భాస్కర రెడ్డప్ప నియమించారు. నూతన కమిటీలో నియామక అయిన వారందరికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలకు కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బిసి రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతతో బిసి కులాల అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రోగ్రాం కొఆర్డినేటర్ ఎన్. సురేంద్రరాజ్ రెడ్డి, ఆర్ సిడిఎస్ మంచూరి వెంకటసుబ్బారెడ్డి, వేంపల్లె వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లె సంటన్న, గోగుల మల్లికార్జున బిసి కులాల నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ యోగా' అనే ఆలోచనతో జూన్ 1 నుండి ఉచిత యోగా



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: అందరికీ యోగా అనే ఆలోచనతో జూన్ ఒకటో తారీకు నుండి శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఉదయం 6 నుంచి 7:00 సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేశామని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ యోగా ఉపాధ్యాయుల సంఘం (ఆయుస్) ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జూన్ 1తేదీ నుండి ఉచిత యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి సంస్కృతి స్వచ్ఛంద సమితి పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువులతో జరిగిన సమావేశంలో సంస్థ గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21 వ తారీఖున విశాఖ భీమిలి బీచ్ రోడ్డు వేదికగా లక్ష మందితో యోగా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు. ప్రతి ఇంటిని యోగమయం చేయాలనే ప్రధానమంత్రి పిలుపుమేరకు ప్రొద్దుటూరులో మా సంఘం కుటుంబంలోని ప్రతి వ్యక్తి యోగాసనాలు పరిచయం చేసేలా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, ఇందులో భాగంగా పుర ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అలాగే వై.యం.ఆర్ కాలనీలోని సరస్వతీ విద్యా మందిరం నందు గల యోగ మందిరంలో కేవలం స్త్రీలకు ఉదయం 6 నుండి 7 గంటలకు 'మహిళా యోగ' కార్యక్రమాన్ని స్వప్న మాతశ్రీ శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములయి ఆరోగ్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ముని శేఖర్ గురూజీ, ప్రధాన కార్యదర్శి రామమనోహర్ ఉపాధ్యక్షులు - రమణ కార్యదర్శి - స్వప్న తదితరులు పాల్గొన్నారు. వివరాలకు ఫోన్ లో మునిశేఖర్ గురూజీ 9642080829, రామ మనోహర్ గురూజీ 7842353438, స్వప్న 8897082809, రమణ గురూజీ 8985543725, బాబు 9440114372, విశ్వనాథ చారి 9000932269, తిరుపాలయ్య 9296800921 సంప్రదించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన అవ్వ మనమని కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి నాయకులు



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలం లోని సింగరాయ పల్లె గ్రామానికి చెందిన ఎంబడి శౌవరమ్మ మనవడు జస్వంత్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఈ విషయం తెలిసిన వెంటనే సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి పల్లె హరి ఓబుల్ రెడ్డి నందిగారి వెంకటసుబ్బారెడ్డి ఆయకట్టు ప్రెసిడెంట్ వెంకటరెడ్డి చనిపోయిన వారి ఇంటికి వెళ్లి సమాచారం తెలుసుకొని జరిగిన సంఘటన పై వారిని ఓదార్చడం జరిగింది. ఆ భగవంతుడు వారికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని. ధైర్యంగా ఉండాలని కోరారు. ఎంబడి భాస్కర్‌ను ఓదార్చడం. వారు మనోవేదనకు గురి కావడం జరిగింది. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు భరోసా ఇచ్చారు భాస్కర్ ను వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి ఆయకట్టు ప్రెసిడెంట్ వెంకటరెడ్డి నందిగారి వెంకటసుబ్బారెడ్డి పల్లె హరి ఓబుల్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ మహబూబ్ బాషా ఎంబడి కిరణ్ బోయిళ్ళ రాజు ఈసా రాజు కారు తిమోతి గ్రామపంచాయతీ టిడిపి నాయకులు కోరారు

## కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో ఉచిత మెడికల్ క్యాంపు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు కడప పట్టణానికి చెందిన శ్రీకర హాస్పిటల్ వైద్యులు రామానుజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, గ్యాస్ట్రో సర్జన్‌లు పాల్గొన్నారు. పల్మనాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీలకు సంబంధించి దాదాపు 150 మంది రోగులు పాల్గొన్నట్లు కరస్పాండెంట్, మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోగులకు ఫీజు లేకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేశారు.

# నేతాజీ పాఠశాల పూర్వ విద్యార్థి విద్యార్థుల సమ్మేళనం



కలసపాడు మేజర్‌న్యూస్: నీలవెని విద్యా మందిర్ హై స్కూల్ లో 2005–2006 ఎస్ఎస్‌సి బ్యాచ్ పునర్మిలనం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రస్తుత బోధన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాత విద్యార్థులు తమ విజయగాథలు, పాఠశాల జ్ఞాపకాలు పంచుకుంటూ చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. అనంతరం ఉపాధ్యాయుల సన్మానం, వారు విద్యార్థుల జీవితాల్లో చేసిన ప్రాధాన్యమైన పాత్రను గుర్తించి గౌరవించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాత విద్యార్థులు, ఉపాధ్యాయులు మధ్య ఇంట రాక్టివ్ సెషన్లు, పాత జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసుకోవడానికి వేదికగా నిలిచాయి. అందరి సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఉపాధ్యాయులు, పాత విద్యార్థుల సందేశాలతో కూడిన ఒక స్మరణిక పుస్తకం. పాఠశాల జ్ఞాపకాలు, పాత ఫోటోలు, అనుభవాలతో కూడిన మెమొరీ లేన్ సెక్షన్. పాత విద్యార్థుల ప్రస్తుత స్థితులు, వృత్తిపరమైన విజయాలతో కూడిన అవలోకన గ్రంథం, ఇది ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ ప్రచురణలు పాఠశాల వారసత్వాన్ని, విద్యార్థుల అనుబంధాన్ని గుర్తు చేస్తూ ఒక మధుర జ్ఞాపకంగా నిలిచేలా రూపొందించబడ్డాయి. హాజరుకాలేకపోయినవారి కోసం డిజిటల్ కాపీలు కూడా అందుబాటులోకి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్ సవిత, పక్కన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

## కోమన్నూతల గ్రామంలో శ్రీ పాలేటి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని, కోమన్నూతల గ్రామంలో ఆదివారం అగ్రమంలో ఒక పండుగ వాతావర్ణంలాగా నెల కొంది. శ్రీ పాలేటి గంగమ్మ తల్లి దేవస్థానం వెలసిన శతాబ్దాల చరిత్ర కలిగిన గుడి ఇటీవల జీర్ణోద్ధరణ మరియు పునఃనిర్మాణంతో నూతన కాంతులు సంతరించుకుంది ఆదివారం నిర్వహించిన సంప్రోక్షణ మహోత్సవం భక్తి, శ్రద్ధలతో మహా వైభవంగా జరిగింది. ఉదయం విగ్రహ ప్రతిష్ఠ, అనంతరం అమ్మవారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అలాగే అమ్మవారి జీవిత చరిత్ర గురించి ఆ గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం ఆ గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఆ గ్రామ ప్రజలు ఆ గ్రామ దేవతకు భక్తిశ్రద్ధలతో టెంకాయలు కొట్టి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మరియు బిజెపి నాయకులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి,పాల్గొని గంగమ్మ తల్లిని దర్శించి ఆశీస్సులు పొందారు. అనంతరం, వారు గ్రామంలోని పురాతన దేవాలయం అయిన శ్రీ లక్ష్మీ చింతల వెంకట రమణ స్వామి ఆలయాన్ని కూడా సందర్శించారు. అలాగే కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ ఆశయాలకు దూరమవుతున్న తెలుగు దేశం పార్టీ

### తెలుగుదేశం పార్టీ పేరు మార్చి ఇంగ్లీష్ దేశం అని పేరు పెట్టుకోవడం మంచిది

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ రోజు రోజుకూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ఆశయాలకు,ఆదర్శాలకు దూరమవుతూ వుందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు భాష కోసం,తెలుగు జాతికోసం,తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ పేరును కూడా తెలుగు దేశం అని పెట్టారు. దురదృష్ట వశాత్తూ చంద్రబాబు పాలనలో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమం లేదు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేసింది.తాము అధికారంలోకి వస్తే జీవో 85 ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరిస్తామని చంద్రబాబు చెప్పారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఆ జీవో 85ను రద్దు చేయ లేదు. మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళ్నాడు, కర్నాటక,ఒరిస్సా లలో తెలుగు మాధ్యమం పాఠశాలలు వున్నాయి.మన రాష్ట్రం లో లేకపోవడం సిగ్గు చేటు. వైద్య విద్యలో క్యాపిటేషన్ ఫీజ్ వుండకూడదు. ప్రతిభకు పట్టం కట్టాలి అని ఎన్.టి.ఆర్ చెప్పారు. అందుకు పూర్తి విరుద్ధంగా చంద్రబాబు పాలన సాగుతోంది. పులివెందుల,పెనుగొండ, మదనపల్లి, ఆదోని, మార్కాపురం పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం తదితర ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేయాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం గర్హనీయం. దీనివలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారు. ప్రతిభకు పాడె కట్టడమే అవుతుంది. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, సాగునీటి ప్రాజెక్టులు యన్టీఆర్ మానస పుత్రికలు.కాంగ్రెస్ ప్రభుత్వాలు



సాగునీటి రంగానికి 15 శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేసి సింహ భాగం పూర్తి చేశాయి.వైకాపా,టీడిపి ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి.ఈ ఆర్థిక సంవత్సరం లో కేవలం 3.5 శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది.యన్టీఆర్ పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులకు గౌరవం వుంటే ఈ క్రింద పేర్కొన్న అంశాలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. జీవో 85 ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలి.లేదా పార్టీ పేరును ఇంగ్లీష్ దేశంగా మార్చాలన్నారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దు అని సూచించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేయాలన్నారు. మీడియా సమావేశంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్, వేమయ్య, వేమా రాజా, బద్రి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో శ్రీ బాగ్ ఒప్పందం గురించి చర్చించాలి

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మహానాడులో శ్రీ బాగ్ ఒప్పందం గురించి చర్చించడం తో పాటు 2014 విభజన హామీలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ శ్రీ బాగ్ ఒడంబడిక అనేది 16 నవంబర్ 1937న ప్రత్యేక ఆంధ్ర సమయంలో కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల రాజకీయ నాయకుల మధ్య జరిగిన భారతీయ ఒప్పందమని, రాయలసీమకు గత 100 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతూనే ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ముఖ్యమంత్రి వచ్చినా రాయలసీమ ప్రాంత డిమాండ్లను ఎటువంటి పరిశ్రమలు కానీ పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను కానీ నిర్మించడంలో వెనుకడుగు వేస్తూ ఇక్కడి ఓట్లు, సీట్లను మాత్రమే ఉపయోగించుకుంటున్నారే తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ్‌ని సత్కరించిన ప్రొద్దుటూరు ఐటీడీపీ సభ్యులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ్‌ని ఆదివారం ప్రొద్దుటూరు ఐటీడీపీ సభ్యులు సత్కరించారు. మహానాడు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కేంద్రమైన కడప నగరం సమీపంలోని కమలాపురం నియోజకవర్గంలోని పబ్బాపురంలో మహానాడు ప్రాంగణంలో ప్రతినిధుల రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ కార్యక్రమం సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయని ప్రొద్దుటూరు ఐటీడీపీ సభ్యులు ఖతీబ్ శంషద్దీన్, ఫరూక్, మురళి, బొమిశెట్టి చిన్న, రామకృష్ణ, శివారెడ్డి తదితరులు కలిసి సత్కరించారు.

## ఏపీ ఈఏపిసెట్-2025 ఏర్పాట్లు

### పరీక్షకు గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: జిల్లాలో మహానాడు సభా కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 27న ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రం సమీపంలోని పబ్బాపురంలో మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ (కెఒఆర్ఎం) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,సైన్సెస్, కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కెఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షలు జరుగనున్నాయి. మహానాడు నిర్వహించే వేదికకు సమీపంలో ఈ పరీక్షా కేంద్రాలు ఉన్నందున ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేసింది. అయితే పరీక్ష రాసే విద్యార్థులు ముందు జాగ్రత్తగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ ఏదైనా ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే.. జిల్లా పోలీసు యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు: 9121100531(కమాండ్ కంట్రోల్), 9121100515 (ఎస్పీపివో కడప) కు కాల్ చేసి వారి సహాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు పరీక్షా కేంద్రాలలో ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్న దృష్ట్యా సంబంధిత పరీక్షా కేంద్రాలు కేటాయించబడిన విద్యార్థులు ఏవిధమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా, ఒత్తిడికి గురికాకుండా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.



ప్రొద్దుటూరు,పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీయ విద్యార్థులకు 27వ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటో, ప్రతిభా పురస్కారాలు అందజేసిన దృశ్యం